www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 15 నవంబర్ 2023

5

చిత్తూరు



# జిల్లా ఆసుపత్రిలో త్రిసభ్య కమిటీ తనిఖీలు

**నివేదికను స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అందిస్తాం**

**ఏపివివిపి కమిషనర్ వెంకటేశ్వర్లు**

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్**

చిత్తూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రితో ఎంఓయూ మేరకు అపోలో యాజమాన్యం రోగులకు అందిస్తున్న వైద్యచికిత్సలను పర్యవేక్షించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్ కమిషనర్, సీఈఓ ఆరోగ్యశ్రీ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం చిత్తూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను డాక్టర్ వైఎస్ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ బాబ్జీ, డిఎంఐ (డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్) డాక్టర్ నరసింహన్‌లతో కలసి ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్ కమిషనర్, ఆరోగ్యశ్రీ సీఈఓ పరిశీలించారు. ఈసందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిత్తూరు ప్రధాన ఆసుపత్రితో అపోలో యాజమాన్యం 2015-16 సంవత్సరంలో ఎంఓయూ కుదుర్చుకుని అపోలో హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ రీసర్చ్ సిబ్బందితో కలసి కార్యకలాపాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఏపి వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ కష్ణ బాబు, జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ సూచనల మేరకు ఏపివివిపి కమిషనర్, డాక్టర్ బాబ్జీ, డిఎంఐ డాక్టర్ నరసింహన్‌లతో కలసి త్రిసభ్య కమిటీగా ఎంఓయూలోని ప్రభుత్వ నిబంధనల మేరకు ఆసుపత్రి నిర్వహణ, ఇతర కార్యకలాపాలను నిర్వహిస్తున్న పనితీరుని పర్యవేక్షణకు రావడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఓపి, ఐపి విభాగం, ఎంసిహెచ్, క్యాజు వాలిటీ వార్డులను సందర్శించి రోగులకు వైద్యం అందిస్తున్న తీరు, మందుల పంపిణీ, వైద్య పరీక్షలు చేయడం తదితర అంశాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో వైద్యపరీక్షల నిర్వహణ, పారిశుద్ధ్యం, మందుల పంపిణీ, వైద్యుల నియామకం, బడ్జెట్ కేటాయింపులో ఉన్న సమస్యలు, తదితర అంశాల సంక్షిప్త నివేదికను ఏపి వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ దష్టికి తీసుకువెళ్ళి ప్రభుత్వం తరపున మెరుగైన వైద్యం అందించడానికి కషి చేయడం జరుగుతుందన్నారు. వైద్య చికిత్స కొరకు చిత్తూరు ప్రభుత్వ జిల్లాఆసుపత్రికి వచ్చిన రోగులను ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళకుండా ఇక్కడే వైద్య చికిత్సలు అందించడానికి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. చిత్తూరు ప్రధానఆస్పత్రి తనిఖీల్లో భాగంగా కమిషనర్ మొదట ఆసుపత్రిలోని అన్ని వార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ పేషెంట్లు వారి పొందుతున్న వైద్యసేవలు గురించి రోజువారి ఓపి, తదితర సంబంధిత అంశాలపై ఆరా తీశారు. పలువురు రోగులు డాక్టర్లు మందులు రాసి ఇక్కడ లేవు బయట తెచ్చుకోవాలంటున్నారని చెప్పారు. కొన్ని మందులు ఆస్పత్రిలో లేనిపక్షంలో బయట తెచ్చుకోమని రాసి ఇవ్వడం జరుగుతుందని సూపరింటెండెంట్ కమిషనర్‌కి వివరించారు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ తనిఖీలో భాగంగా కమిషనర్ విచారించగా రోజుకి 180 నుండి 200 దాకా 800, 500 స్కానింగ్ చేయడం జరుగుతుందని డాక్టర్లు కమిషనర్‌కి తెలిపారు. అనంతరం ఆడియో మెట్రి గది, మైక్రో బయాలజీ క్లినికల్ పాథాలజీ తదితర విభాగాలను పరిశీలించి ఫుల్లీ ఆటోమేటిక్ అనలైజం మిషన్ పనితీరును డాక్టర్లు కమీషనర్‌కు వివరించగా ప్రభుత్వం నుండి అందిన మిషన్స్‌లో ఎటువంటి సమస్యలున్న తన దష్టికి తెస్తే దాన్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని డాక్టర్లకు సూచించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ్ కుమార్, డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, అపోలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ నరేష్ కుమార్ రెడ్డి, అపోలో డీన్ డాక్టర్ ఆల్ఫ్రెడ్, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ రామ్ గోపాల్‌లతో త్రిసభ్య కమిటీ సమావేశమై ఆసుపత్రిలోని సమస్యలపై చర్చించారు.



వైద్యసేవల గురించి రోగులను అడిగి తెలుసుకుంటున్న వెంకటేశ్వర్లు

**జీవో ప్రకారం జీతాల్వివండి**

**వైద్యవిధాన పరిషత్ కమిషనర్‌కు వినతి**

చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, సూపర్వైజర్, వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి ప్రభుత్వ జీఓ ప్రకారం వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆసుపత్రిలో20 సంవత్సరాలకు పైగా వివిధ కేటగిరీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ కమిషనర్ వెంకటేష్‌కి ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ కమిషనర్ స్పందిస్తూ సమస్య పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని నాయకులకు హామీ ఇచ్చారు.



జిల్లా ఆసుపత్రిలోని సమస్యలు కమిషనర్‌కు వివరిస్తున్న సత్య

**ఏపీ సిఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్**

## 17న జిల్లాకు రాక

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** ఈ నెల 17న ఏపి సిఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు చిత్తూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపి సిఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఈనెల 17న సాయంత్రం 6.30 గంటలకు చిత్తూరు జిల్లా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని దర్శించుకుని అనంతరం అదేరోజు సాయంత్రం 7.00 గంటలకు తిరుమల బయలుదేరి వెళతారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## నేడు నగర పరిధిలో 'జగనన్నకు చెబుదాం'

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:**

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15న బుధవారం చిత్తూరు నగర పాలక సంస్థ పరిధికి సంబంధించి నగరపాలక సంస్థకార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌తో సంబంధం ఉన్న జిల్లా స్థాయి అధికారులు మొదలు నగరపాలక స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తెలిపారు.

## పకడ్బందీగా ఆడుదాం.. ఆంధ్రా క్రీడా పోటీలు

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** డిసెంబర్ 15 నుండి 2024 జనవరి 21 వరకు జిల్లాలో నిర్వహించే ఆడుదాం - ఆంధ్రా క్రీడపోటీలను ఎలాంటి చిన్న పొరపాటు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశం హాల్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులతో కలసి జిల్లాలో డిసెంబర్ 15 నుండి 2024 జనవరి 21 వరకు జిల్లాలో ఆడుదాం -ఆంధ్రా క్రీడల పోటీల నిర్వహణపై జిల్లా అధికారులు, ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు గ్రామీణా ప్రాంతాల్లో ఉన్న ప్రజలు క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్‌లో దాగివున్న వారి నైపుణ్యాలను ప్రదర్శించుకొనుటకు మంచి అవకాశాలు కల్పిస్తోందని అన్నారు. సర్పంచులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈనెల 19 కల్లా గ్రామ స్థాయి కమిటీలు, వెన్యూ, టెక్నీకల్ టీమ్స్ పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులను, ఎంపిడిఓలను ఆదేశించారు. ఈనెల 25 నుండి వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర పోటీ నిర్వహిస్తుందని క్రీడల్లో ఆసక్తి గల ఉన్నవారు పాల్గొనాలని వారికి అవగాహన కలిగించాలన్నారు. ప్రతి సచివాలయంలో పరిధిలో ఒక్క విభాగంలో రెండు టీమ్స్‌ను గుర్తించాలని, డిసెంబర్ 7 నాటికి వెన్యూ, టెక్నికల్ టీమ్స్, క్రీడా కారులను ఎంపిక పూర్తి చేయాలన్నారు. 15 సంవత్సరాలు నిండి వారు మాత్రమే క్రీడలలో పాల్గొనవచ్చు అని పాల్గొనదలచిన వారు గ్రామ సచివాలయంలో ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని, ఒక వ్యక్తి రెండు గేమ్స్‌లో పాల్గొనవచ్చునని వారు ఆ సచివాలయ పరిధిలో ఉన్న వ్యక్తులై ఉండాలని అన్నారు. సెట్విన్ సీఈఓ మురళి కష్ణ, డిఎస్ఏ.బాలాజీ, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, డిఈఓ విజేయేంద్రరావు, డిఆర్డీఏ, డ్వామా, మెప్మా పిడీలు, తులసి, గంగభావాని, రాధమ్మ, డిపిఓ లక్ష్మి, డిఎస్పీ శ్రీనివాస్ మూర్తి, సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి, బిసి సంక్షేమ, సాధికారత అధికారి రబ్బానీ బాషా, మైనారిటీ సంక్షేమ శాఖ ఈడీ చిన్నారెడ్డి, గిరిజన సంక్షేమ సాధికారత అధికారి ఎస్.మూర్తి, డిఎస్ఓ.శంకరన్, డిఎల్‌డిఓ రవికుమార్ పాల్గొన్నారు.


## గృహ నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలి



గృహ నిర్మాణ శాఖపై సమీక్షిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

**ప్రజాశక్తి- చిత్తూరు:** రాష్ట్ర ప్రభుత్వం గృహనిర్మాణాలకు, ప్రాధాన్యత భవనాల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఈనిర్మాణాలను ప్రణాళిక బద్ధంగా వేగవంతంగా పూర్తిచేయాలని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం జాయింట్ కలెక్టర్ ఎంపీడీవోలు, గృహ నిర్మాణశాఖ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహనిర్మాణాలను పూర్తిచేయడానికి ప్రణాళికను ఇచ్చిందని ఆ ప్రణాళిక మేరకు నిర్మాణాలను వేగవంతం చేసి నిర్ణీత కాలవ్యవధి లోపల పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రణాళికలను రూపొందించుకొని ఆ ప్రణాళికల మేరకు నిర్మాణాలు పూర్తిచేసుకోవాలని ఇందుకోసం స్టేజిల వారీగా కన్వర్షన్ చేయాలని, గత వారం లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు. హెల్త్‌క్లినిక్‌ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, వేగవంతంగా వాటిని పూర్తిచేయాలని అన్నారు. ఇందుకోసం వారం వారి ప్రణాళికలను అధికారుల నుంచి తీసుకొన్నారు. ఈ నెల 22వ తేదీకి నిర్ణయించుకున్న ప్రణాళికల మేరకు నిర్మాణాలు పూర్తి కావాలని ఆదేశించారు. కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మనాభం, జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ విజయ్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఈఈ చంద్రశేఖర రెడ్డి, డిపిఓ లక్ష్మీ పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో ఇంటి వద్దకే వైద్యసేవలు



జగనన్న సురక్ష హెల్త్ కార్డులు పంపిణీ చేస్తున్న నరగ మేయర్ అముద

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజల ఇంటి వద్దకే వైద్యసేవలు అందుతున్నాయని నగర మేయర్ ఎస్.అముద చెప్పారు. నగరపాలక సంస్థ పరిధిలో మంగళవారం 47వ వార్డు సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని మేయర్ ఎస్.అముద, డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికీ వైద్యసేవలు అందుతుందన్నారు. వైద్యశిబిరంలో ప్రభుత్వ వైద్యులతో పాటు కార్పొరేట్ వైద్యులు ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జగనన్న ఆరోగ్య వైద్యశిబిరాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈసందర్భంగా వైద్యశిబిరంలో ప్రజలకు అందుతున్న వైద్యసేవలను పరిశీలించారు. రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం డ్వాక్రా, ఐసీడీఎస్ స్టాల్స్‌ను సందర్శించారు. ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, వార్డు కార్యదర్శులు, వైద్యాధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఓవర్ హెడ్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలి

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** జిల్లాలో ఉన్న అన్ని ఓవర్ హెడ్ ట్యాంకులు పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశంలో హాల్‌లో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. జెసి మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ నాటికల్లా జిల్లాలోని అన్ని పంచాయతీలలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులు క్లోరైడ, బ్లీసింగ్‌తో పరిశుభ్రం చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో డ్రైనేజ్ పరిసర ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లి శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఈవోపీ ఆర్డీలను ఆదేశించాలని డిపిఓ ఆదేశించారు. అన్ని ట్యాంకులను క్లీనింగ్ చేసిన రిపోర్టును సర్పంచులు, కార్యదర్శులు ఈవోపీఆర్డీలు సంతకం చేసిన నివేదికను ఈనెల 25 నాటికల్లా జిల్లా కలెక్టర్‌కి పంపించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. సీజన్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, డిపిఓ లక్ష్మి, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి ప్రభావతి దేవి, డిఎల్‌డిఓ.రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిమోనియా నిర్మూలన పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలకు నిమోనియా లక్షణాలను త్వరగా గ్రహిద్దాం... పిల్లల బాల్యాన్ని ఊపిరి పీల్చుకోనిద్దాం.. అనే కార్యక్రమం వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ సగిలి షన్మోహన్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 12 నుంచి 2024 ఫిబ్రవరి 29వ తారీకు వరకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇంటింటి సర్వేలో ఆశ, ఏఎన్ఎం తప్పక నిమోనియా లక్షణాలు పిల్లల్లో కనిపిస్తే వెంటనే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమాజంలో ఐదు సంవత్సరముల లోపు పిల్లల మరణాలకు ముఖ్యకారణం నిమోనియానే అన్నారు. కాబట్టి ఇంటి వైద్యం చేస్తూ సమయం వధా చేయొద్దని, వ్యాధి లక్షణాలు గుర్తించిన వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యులకు చూపించాలని సూచించారు. అలాగే నిమోనియా లక్షణాలపె విపులంగా తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరపాలని తెలిపారు. జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ. ప్రభావతి దేవి, జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ రవిరాజు, వైద్య ఆరోగ్యశాఖ నుంచి అధికారులు పాల్గొన్నారు.



వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ షన్మోహన్

# ముందంజలో చిత్తూరు జిల్లా సహకార బ్యాంకు

**రూ.3 వేల కోట్ల లావాదేవీలకు**

**చేరడం సంతోషం : జెసి**

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్**

భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి దేశాభివృద్ధిలో గ్రామీణస్థాయిలో కూడా విశిష్ట సేవలను అందించి అన్ని రంగాలలోనూ అన్ని విధాలుగా ఆదుకున్న ఘనత సహకార రంగానిదే అని, అదే స్ఫూర్తితో మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయంలో డిసిసిబి బ్యాంకు ఛైర్‌పర్సన్ ఎం.రెడ్డమ్మ, రాష్ట్ర సహకార బ్యాంకు యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ అలీ అక్బర్ బాషలతో కలసి సహకార బ్యాంకు ఏడు రంగుల జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా బ్యాంకు సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ... గతంలో సహకార వ్యవస్థ బలోపేతంగా ఉండేదనీ దేశ ఆర్థికవ్యవస్థ సహకార రంగం ద్వారా నిర్దేశించబడేదని ఎంతోమంది సహకార రంగం ద్వారా మంచి అభివద్ధి కూడా చెందడం జరిగిందని ప్రస్తుతం వారిని ఆదర్శంగా తీసుకొని సహకార రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. చిత్తూరు కేంద్ర సహకార బ్యాంకు ప్రస్తుతం రూ.3000 కోట్ల లావాదేవీలు నిర్వహించడం జరుగుతుందని తద్వారా మంచి లాభాలబాటలో పయనిస్తున్నట్లుగా ఉందని ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వ్యవసాయదారులకు రైతులకు సామాన్య ప్రజలకు మరింత అందుబాటులో ఉండేలా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత సహకార సంఘ ఉద్యోగులపై ఉందని అన్నారు. క్షేత్రస్థాయిలో బ్యాంకు కల్పిస్తున్న సదుపాయాల పట్ల రుణాల గురించి మరింత అవగాహన కల్పించి ముందుకు తీసుకెళ్లాలని ప్రస్తుతం జిల్లాలో రెండు పెట్రోల్ బంకులు పనిచేయడం జరుగుతోందని మరిన్ని పెట్రోల్ బంకుల ఏర్పాటుతోపాటు జనరిక్ మందులకు సంబంధించిన షాపులు ఏర్పాటు చేసుకొని మరింత బలోపేతం కావాలని అన్నారు. సహకార వారోత్సవాలను సద్వినియోగం చేసుకొని బ్యాంకు చేస్తున్న కషిని వినియోగదారులకు కావాల్సిన సేవలను సమతుల్యం చేసుకొని ప్రజలలో మరింత అవగాహన కల్పించి సహకారం బ్యాంకులు మరింత ముందుకు వెళ్లేటట్లు చూడాలన్నారు. డిసిసిబి ఛైర్‌పర్సన్ ఎం.రెడ్డమ్మ మాట్లాడుతూ.. సహకార వారోత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని, సహకార రంగం ఏర్పాటు అయి దినదినాభివద్ధి చెందుతున్నదని అన్నారు. 2019లో రూ.1000 కోట్లుగా ఉన్న బ్యాంకు టర్నోవర్ ప్రస్తుతం రూ.3 వేల కోట్లకు చేరడం సంతోషమని రాయలసీమలో చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు బలమైన కేంద్ర బ్యాంకుగా ఉండడం గత పది సంవత్సరాలుగా లాభాలలోనే పయనించడం శుభ పరిణామమన్నారు. ఈ బ్యాంకు ద్వారా రైతులకు పంట రుణాలతో పాటు స్వల్పకాలిక, దీర్ఘ కాలిక రుణాల మంజూరు, గహ నిర్మాణానికి, ఇంటి తనఖా రుణాలను కూడా మంజూరు చేయడం జరుగుతుందనన్నారు. అదేవిధంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఒక సంఘానికి రూ.20లక్షల వరకు దాదాపుగా రుణాలు మంజూరు చేయడం జరుగుతున్నదని తద్వారా మహిళాభివద్ధికి కషి చేస్తున్నామన్నారు. జిల్లా సహకార అధికారి బ్రహ్మానంద రెడ్డి, రొంపిచర్ల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, బ్యాంకు సీఈవో మనోహర్ గౌడ్, కష్ణమూర్తి, రిజిస్టార్ వనజ, డెయిరీ అధికారి రవిచంద్రన్, ఇతర డైరెక్టర్లు, సింగిల్ విండో ఛైర్మన్లు సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

# ప్రధాన రోడ్లు, వీధులు పరిశుభ్రంగా ఉండాలి: కమిషనర్

**ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:** నగరంలో ప్రధాన రోడ్లు, వీధులు పరిశుభ్రంగా ఉండాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. కమిషనర్ మంగళవారం ఉదయం నగరంలో పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు జరుగుతున్న తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. కమిషనర్ గాంధీ రోడ్డు, అరగొండ రోడ్డు, కొంగారెడ్డిపల్లి మెయిన్ రోడ్డు, ఎమ్మెస్సార్, గాంధీ విగ్రహం, దర్గా కూడళ్లు, పలమనేరు రోడ్డు, గిరింపేట ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్య పనులు జరుగుతున్న తీరును పర్యవేక్షించారు. ప్రధానంగా దీపావళి పండుగ ముగిసినందున ప్రధాన రోడ్లు, కూడళ్లు, వార్డు పరిధిలోని వీధులను వేగంగా శుభ్రం చేయాలన్నారు. రోడ్లపై, వీధుల్లో ఎక్కడ చెత్త కనిపించరాదని అన్నారు. పాఠశాలల పరిసరాలు, ఆసుపత్రిలు, బస్టాప్‌ల వద్ద పారిశుద్ధ్య పనులు పక్కాగా చేపట్టాలన్నారు. స్థానిక ప్రజలకు, వాహనదారులకు అసౌకర్యం కలగకుండా వ్యర్థాలను పూర్తిస్థాయిలో తొలగించాలన్నారు. ఇదే సమయంలో మురుగునీటి కాలువల్లో పడిన వ్యర్థాలను తొలగించాలన్నారు. నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణపై అధికారులకు, వార్డు కార్యదర్శులకు, మేస్త్రిలకు మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, లోకనాథం, నరసింహ, వార్డు పర్యావరణ పారిశుద్ధ్య కార్యదర్శులు, మేస్త్రిలు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న నగర కమిషనర్



## క్షేత్రస్థాయిలో పక్కాగా ఆడదాం.. ఆంధ్ర : కమిషనర్



ఏర్పాట్లపై సమీక్షిస్తున్న నగర కమిషనర్ అరుణ

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'ఆడుదాం.. ఆంధ్ర' కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పక్కాగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. వార్డు సచివాలయం స్థాయిలో 'ఆడదాం ఆంధ్ర' కార్యక్రమం నిర్వహణపై మంగళవారం సాయంత్రం నగరపాలక కార్యాలయంలో వార్డు అడ్మిన్, ఎడ్యుకేషన్, ఎమ్మెస్కే లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమం నిర్వహణకు సంబంధించి వార్డుస్థాయిలో ఆర్గనైజింగ్, టెక్నికల్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఆడదాం ఆంధ్ర నిర్వహణకు సంబంధించి వార్డు స్థాయిలో విస్తత ప్రచారం నిర్వహించడం, ఆసక్తి కలిగిన వారి పేర్లతో జాబితాలు సిద్ధం చేయడం, క్రీడలకు అనువైన గుర్తించడం వంటి ఏర్పాటు చేయాలన్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖో-ఖో క్రీడల్లో నిర్వహణపై ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పించి ఆసక్తి కలిగిన 15 సంవత్సరాల పైబడిన వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. క్రీడలను విజయవంతంగా నిర్వహించడం కోసం సచివాలయం పరిధిలో కార్యదర్శులు, వాలంటీర్లు సమన్వయంతో పని చేయాలన్నారు. సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈవో సెల్వరాజ్, సీఎంఎం గోపి, ఆర్వో గోపాలకష్ణ వర్మ, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

## మధురమలై అడవులలో తిష్ట వేసిన ఏనుగులు

**ప్రజాశక్తి- సోమల**



మండలంలోని మధురమలై అడవులలో ఐదు ఏనుగుల గుంపు తిష్టవేసి అటవీ సమీప ప్రాంత పంట పొలాలపై రాత్రి వేళల్లో సంచరిస్తూ రైతుల పంటలకు నష్టాన్ని కలిగిస్తున్నాయి. సోమవారం రాత్రి వంగసానివారిపల్లి, రాంపల్లి గ్రామాల సమీపంలోని వరిపంట పై నడుచుకుంటూ వెళ్లి సమీపంలోని మధురమలై అడవులలో ఉన్నట్లు రైతులు గుర్తించారు. విషయం తెలుసుకుని అప్రమత్తమైన అటవీ అధికారులు ఏనుగుల గుంపు గ్రామాల వైపు, పంట పొలాల వైపు రాకుండా నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు. రాత్రి వేళల్లో రైతులు పంట పొలాల వద్దకు వెళ్లవద్దని, ఏనుగుల సంచారం కారణంగా రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.

## పిల్లలు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

**డిఎల్ఎస్ఎ కార్యదర్శి కరుణ కుమార్**

**ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:** పిల్లలు స్కూల్ నుంచి క్రమశిక్షణతో మెలగాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ప్రభుత్వ జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన బాలల దినోత్సవం కార్యక్రమంలో డీఈవో విజేయేంద్రరావుతో కలసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జడ్జి మాట్లాడుతూ పిల్లలు స్కూల్ నుండి క్రమశిక్షణతో మెలగాలని అప్పుడే వారు ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు. స్కూల్‌లో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలతో పాటుగా రాజ్యాంగ పిల్లలకు కల్పించిన హక్కులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎంఈవో సెల్వరాజ్, సిఐ, ఎస్ఐ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

**ఏపీఎస్ ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ విజయానంద రెడ్డి**

విద్యార్థులు చిన్ననాటి నుండి విద్యతో పాటు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ విజయానంద రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం చిత్తూరు నగరంలోని జైహింద్ పాఠశాలలో బాలల దినోత్సవంను పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. చిత్తూరు నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యులు ఆను తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాశక్తి-రామకుప్పం:** మండలంలోని గోవిందపల్లికి చెందిన బాటిరెడ్డి మృతి చెందారు. అదేవిధంగా కొంగనపల్లి గ్రామానికి చెందిన వెంకటమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న టిడిపి నేతలు మృతదేహాలకు నివాళులు అర్పించి మృతుల కుటుంబాలకు రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. నాయకులు మునస్వామి, రామూర్తి, నాగభూషణం, చిన్నికృష్ణ, చలపతి, జయశంకర్, కృష్ణారెడ్డి, మహేంద్రనాయుడు, చలం, గోపి తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రమణ్యంరెడ్డి మృతికి నివాళి

**ప్రజాశక్తి-వెదురుకుప్పం:** మండలంలోని దేవరగుడిపల్లికి చెందిన సుబ్రమణ్యంరెడ్డి మృతి చెందారు. సమాచారం అందుకున్న డిప్యూటీ సిఎం నారాయణస్వామి మంగళవారం దేవరగుడకి చేరుకొని సుబ్రమణ్యంరెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించారు. ఆయన వెంట నాయకులు హేమసుందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, సుకుమార్, పద్మనాభరెడ్డి తదితరులు ఉన్నారు.

## సీనియర్ అసిస్టెంట్ మృతికి సంతాపం

**ప్రజాశక్తి-శాంతిపురం:** శాంతిపురం ఎంపీడీవో ఆఫీసులో సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న భానుమూర్తి ఆదివారం మృతి చెందారు. మంగళవారం ఎంపీడీవో హేమమాలిని, వారి సిబ్బంది ఆయనకు సంతాపం తెలియజేశారు. జూనియర్ అసిస్టెంట్ నంజుండరావు, పంచాయతీ కార్యదర్శులు రవినాయక్, బంగారునాయక్, శ్రీనివాసులు, అశ్వత్ నారాయణ, జ్యోతి, స్వాతి, వనిత పావని, సుబ్రమణ్యంరెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

## వెలకట్టలేనిది అభిమానం ఒక్కటే

**- ఎమ్మెల్యే వెంకటేగౌడ**



**ప్రజాశక్తి-వి.కోట:** అభిమానుల అండదండలు ఉన్నప్పుడే ఏ పార్టీ కైనా మనుగడ సాధ్యపడుతుందని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ తెలిపారు. వికోటలో మంగళవారం వైసిపి రాష్ట్ర కార్యదర్శి పిఎస్ నాగరాజు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వెంకటేగౌడ హాజరై కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. వికోట మేజర్ పంచాయతీ అభివృద్ధికి నాగరాజు విశేష కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. అంతకుముందు నాగరాజు అభిమానులు హెలికాప్టర్ ద్వారా పూల వర్షం కురిపించి అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి యువరాజ్, వైస్ ఎంపిపి తమీంఖాన్, లక్ష్మణ్‌రెడ్డి, ఉపసర్పంచ్ అక్మల్, నాయకులు అమర్నాథ్ శ్రీనివాసులు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణపై సమీక్ష

**ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:** ఓటరు జాబితా సవరణపై మంగళవారం పలమనేరు ఆర్డీవో మనోజ్‌రెడ్డి అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. ఓటరు నమోదు, తొలగింపు అంశాలపై బిఎల్‌వోలకు ఆయన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ కుమారస్వామి, అధికారులు పాల్గొన్నారు.

## రాజాలంకారంలో స్కంధుడు

**ప్రజాశక్తి-నగరి:** పట్టణ పరిధిలోని కరకంతేశ్వరస్వామి ఆలయంలో స్కందషష్ఠి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం వల్లిదేవసేనా సమేత సుబ్రమణ్యస్వాములకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేసి పుష్పాలంకరణ, ప్రదక్షిణ చేశారు.

## సైన్సు ఎగ్జిబిషన్‌కు విద్యార్థి ఎంపిక

**ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి:** మండలంలోని కమ్మనపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థిని మహాలక్ష్మి రాష్ట్ర స్థాయి జాతీయ బాలల సైన్సు ఎగ్జిబిషన్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ అనిత తెలిపారు. మంగళవారం విద్యార్థిని మహాలక్ష్మి, గైడ్ ఉపాధ్యాయురాలు వరలక్ష్మిని ఆమె అభినందించారు. ఈ నెల 29, 30వ తేదీల్లో గుంటురులో జరిగే బాలల సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమంలో విద్యార్థి పాల్గొంటున్నట్లు వివరించారు.

## కంటి అద్దాలు పంపిణీ

**ప్రజాశక్తి-యాదమరి:** దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు వైద్యులు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు డాక్టర్ అనిల్‌కుమార్‌నాయక్ ఆధ్వర్యంలో కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఇటీవల వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. కాగా దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు అద్దాలు పంపిణీ చేశారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

**ప్రజాశక్తి-సదుం:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ, యోగా పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం సుబ్రమణ్యం తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులకు వివరాలను వెల్లడించారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నరేంద్రరెడ్డి రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ఎంపిక కాగా 8వ తరగతి చదువుతున్న ధరణిధర్, సజిత్‌కుమార్‌లు కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో సదుం జెడ్పిటిసి సోమశేఖర్‌రెడ్డి ఎంపిపి ఎల్లప్ప, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

## స్పందన భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి



**- జెడ్పి సీఈవో ప్రభాకర్‌రెడ్డి**

**ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్:** కలెక్టరేట్‌లో కొత్తగా నిర్మిస్తున్న స్పందన సమావేశ మందిరం పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్‌రెడ్డితో పాటు కాంట్రాక్టర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిఈవో మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని, ప్రభుత్వం ప్రజాసమస్యలు పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. అందువల్ల భవన నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

## క్రీడాకారుడ్ని అభినందించిన కలెక్టర్



**ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్:** ఇటీవల గోవాలో జరిగిన నేషనల్ గేమ్స్ నందు ఓపెన్ క్యాటగిరిలో మెన్ ఖో-ఖో క్రీడ నందు మెడల్ సాధించిన ఎస్.రాజ్ కుమార్‌ను జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, జెసి పి.శ్రీనివాసులు అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇటీవల ప్రకాశం జిల్లా ఈదర నందు నిర్వహించిన ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబరచిన రాజ్‌కుమార్ గోవాలో జరిగిన నేషనల్ గేమ్స్‌లో పాల్గొని మెడల్ సాధించాడు. దీంతో మంగళవారం జిల్లా కలెక్టరేట్ నందు రాజ్‌కుమార్‌కు కలెక్టర్ అభినందనలు తెలిపారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం : మాజీ మంత్రి



**ప్రజాశక్తి-వికోట:** ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు అండగా ఉంటామని మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పొంగాటం పంచాయతీలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి కరపత్రాలను అందజేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ సంక్షేమం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిని నీరుగారుస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ నిధులు దారి మళ్లించడంతో గ్రామ పరిపాలన అస్తవ్యస్తంగా తయారైందని మండిపడ్డారు. అవినీతి అక్రమాలను ఎదురించే నేతలపై అక్రమ కేసులు బనాయిస్తే భయపడేది లేదని కార్యకర్తలకు భరోసా కల్పించారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో నాయకులు రంగనాథ్, ఈశ్వర్‌గౌడ్, సో ము, చంద్రారెడ్డి, చౌడప్ప, గోపీనాథ్, కుమార్ పాల్గొన్నారు.

# తండ్రికి తగ్గ తనయుడు సిఎం జగన్




**ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్:** తండ్రికి తగ్గ తనయుడుగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని మొదలియార్ కుల సంఘ నేతలు అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొదలియార్ కులస్థులను రాష్ట్రమంతా బిసిలుగా గుర్తిస్తూ జివో విడుదల చేసినందుకు సిఎంకు కృతఘ్నతలు తెలిపారు. మొదలియార్‌లతో పాటు ఇతర బిసిలను కూడా ఇదే విధంగా అమలు చేయడం ద్వారా సిఎం జగన్‌కు బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ జివో ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 21 బిసి కులాలలో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వరిస్తాయన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు సహదేవన్, ఇందు రఘురామన్, నాయకులు దొడ్డిపల్లి శివ, దళవాయి కుమారవేలు, చిన్న, మాధవన్, విజయ్‌కుమార్, మేఘనాధం పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై పరిశీలన



**ప్రజాశక్తి-సదుం:** కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో అమలవుతున్న ఉపాధిహామీ పథకం, హౌసింగ్, నాడు-నేడు, సచివాలయాలు, ఆర్‌బికెలు పని తీరుపై కేంద్ర బృందం మంగళవారం సదుంలో పరిశీలించింది. సదుం మండలంలోని యర్రాతివారిపల్లి పంచాయతీలో తనిఖీలు నిర్వహించారు. కార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు సత్యాగౌడ్, అంకిత సిన్హా, సాయేశి ప్రియదర్శన్, ధీరజ్‌కుమార్, సౌరబ్ మీన, శశాంక్ జయ్, డిఎల్‌పివో హరిప్రసాద్, ఎంపిడివో వరప్రసాద్, ఏపిడి శ్రీనివాసులు, ఏపివో శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జనం బాగుండాలంటే జగన్ సిఎంగా ఉండాలి



**- మంత్రి ఆర్‌కె రోజా**

**ప్రజాశక్తి-నగరి:** జనం బాగుండాలంటే జగన్ సిఎంగా ఉండాలని మంత్రి ఆర్‌కె రోజా అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని చింతలపట్టెడలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు.

**పెద్దపంజాణి:** రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బడుగుబలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నారని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిని ఆదరించి గెలిపించాలని ఆయన అన్నారు. మంగళవారం మండలంలోని బట్టందొడ్డి పంచాయతీలో వై ఏపీ నీడ్స్ కార్యక్రమం పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు బాగా రెడ్డి, సుష్మారెడ్డి, జి.డి బాబు, సర్పంచ్ అర్చన, పృథ్వీనాథ్, శంకరప్ప, తమ్మిరెడ్డి పాల్గొన్నారు.

**బంగారుపాళ్యం:** ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందజేసిన సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలని రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ ఛైర్మన్ కుమార్ రాజ అన్నారు. మంగళవారం బంగారుపాళ్యం సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సోమశేఖర్, సర్పంచ్ ఉమాదేవి, సింగల్ విండో ఛైర్మన్ దత్తురెడ్డి, ఏఎంసి ఉపాధ్యక్షులు సర్దార్, ఎంపీటీసీ ఉష, ఉప సర్పంచ్ కామరాజు, ఇన్చార్జ్ ఈవోపీఆర్డి దుర్గాప్రసాద్, నాయకులు కృష్ణమూర్తి, ప్రకాష్‌రెడ్డి, జగదీష్, సుబ్రహ్మణ్యం, కిషోర్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కార్వేటినగరం:** రాష్ట్రంలో జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలే వచ్చే ఎన్నికల్లో జగనన్నను గెలిపిస్తాయని స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ, మండల వైసిపి కన్వీనర్ శేఖర్‌రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏపీకి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు వెంకటేష్, చందురాజు, ఎంపీడీవో మోహనమురళీ, ఈవోపీఆర్డి లక్ష్మీపతి, ఈవో పీఎస్ మణి పాల్గొన్నారు.

**సోమల:** మండలంలోని ఇరికిపెంట సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి పాల్గొని వైసిపి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డప్ప, ఎంపీటీసీ వేముల హరినాథ్, వైస్ ఎంపీపీ ప్రభాకర్, నాయకులు అమాస మోహన్, గండికోట రాజా, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యూహాత్మకంగా ఎన్నికల్లో ముందుకు..

**- జనసేన జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి**

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** 2024 ఎన్నికలే లక్ష్యంగా టిడిపి, జనసేన పార్టీలు వ్యూహాత్మంగా ముందుకు వెళతామని జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. మంగళవారం ఆయనతో పుంగనూరు టిడిపి ఇన్‌చార్జ్ చల్లాబాబు భేటి అయ్యారు. పుంగనూరు నియోజకవర్గంలో టిడిపి-జనసేన ఉమ్మడిగా పనిచేసి వైసిపిని ఇంటికి సాగనంపాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో జనసేన చాలా బలంగా ఉందని, అందరు నాయకులు కలుపుకొని పోవాలని సూచించారు. ఈనెల 17న పుంగనూరులో నియోజకవర్గ స్థాయి సమావేశం జరుగుతుందని, అందులో ఉమ్మడిగా చేపట్టవలసిన ఆందోళనలపై చర్చిస్తామన్నారు. టిడిపి, జనసేన ఉమ్మడి పోరాటాలతో వైసిపిని గద్దె దింపడం ఖాయమన్నారు.

## దిశా యాప్ పై అవగాహన సదస్సు

**ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):** తిరుపతి-కరకంబాడి మార్గంలోని శ్రీరామ ఇంజనీరింగ్ కాలేజ్ ఉమెన్ ప్రొటెక్షన్ సెల్, ఉమెన్ ఎంపోర్స్మెంట్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం దిశా యాప్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దిశా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీరాముడు హాజరై సమాజంలో మహిళలు కొన్ని అసాంఘిక సంఘటనలకు బలవుతున్నారని, మహిళలకు ఏదైనా ఇబ్బందికర వాతావరణం ఏర్పడితే మహిళల రక్షణ కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దిశా యాప్ ద్వారా పోలీసు రక్షణ పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ వారి ఆండ్రాయిడ్ మొబైల్లో దిశా యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. దిశా యాప్ ద్వారా ఆపదలో ఉన్న మహిళకు వెంటనే రక్షణ లభిస్తుందని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ మన్నెం రామిరెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థినులకు మంచి రక్షణ వాతావరణాన్ని ఏర్పాటు చేశామని, ఎవరైనా మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తే గట్టి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

# దూడల ప్రదర్శన



**ప్రజాశక్తి-సోమల:** లింగ నిర్ధారిత వీర్య నాళికల ద్వారా పుట్టిన పెయ్యదూడల ప్రదర్శన కార్యక్రమాన్ని మండల కేంద్రం సమీపంలోని వద్ద మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు హాజరైయ్యారు. ఎపి పశుసంవర్ధకశాఖ వారి సౌజన్యంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పశుసంవర్ధకశాఖ జెడి ప్రభాకర్ మాట్లాడుతూ మేలైన పశు సంపద కలిగిన గ్రామాలను ఎంపిక చేసి ఆ పశువులకు లింగ నిర్ధారిత వీర్య నాళికలను ఉపయోగించి మేలైన సంకరజాతి పెయ్య దూడలను పుట్టించి తద్వారా పాల దిగుబడిని పెంచి రైతులకు ఆదాయం చేకూర్చే విధంగా పథకాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ప్రస్తుత నూతన పథకం ద్వారా 90 శాతం పెయ్యి దూడలే పుడతాయని, సబ్సిడీ పథకం ద్వారా రెండు ఎద సూదులు వేయడం, ఇందుకు అయ్యే ఖర్చు రూ.1350 ఉండగా రైతుకు రూ.850 సబ్సిడీ అందించి రైతులు రూ.500 చెల్లించవలసి ఉంటుందన్నారు. రెండు ఎద సూదులు నిలవని పక్షంలో రైతుకు రూ.500 తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు. ఒకవేళ మగ దూడ పుడితే రూ.250 రైతుకు తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు. ఈ పథకాన్ని జిల్లాలో మొదటిసారిగా సోమల మండలంలో అమలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే 26 దడలు పుట్టి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. నేటి పెయ్యదుడలే రేపటి మేలు రకం పశువులని, పశుసంవర్ధక శాఖ అధికారుల సూచనల మేరకు పశు యజమానులు వాటి పోషణను నిర్వహించి అధిక పాల దిగుబడితోపాటు మేలు రకం దూడలకు జన్మనిచ్చే విధంగా రైతులు సహకరించాలని పలువురు అధికారులు కోరారు. అనంతరం దూడల యజమానులకు పలు రకాల మందులు మాత్రలు అందజేశారు. ఆరోగ్యకరంగా ఉన్న పెయ్యదూడల యజమానులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు ప్రభాకర్, పశు గణాభివద్ధి సంస్థ ఉపసంచాలకులు బాలసుబ్రమణ్యం, చిత్తూరు ఉప సంచాలకులు ఆరిఫ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ అమాస మోహన్, వైసిపి నాయకులు వెంకటరమణ, సోమల ఏడి శ్రీనివాసులునాయుడు, పశు వైద్యాధికారులు చందన ప్రియ, బాషా, శ్రవంతి, సుబ్రమణ్యం, ముని చంద్ర, వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



**ప్రజాశక్తి-బంగారుపాళ్యం:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ఎంఈవో నాగే శ్వరరావు అన్నారు. మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలు కార్యక్రమం గ్రంథాలయ అధికా రి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞానాన్ని అంద పుచ్చుకు నేందుకు పుస్తక పఠనం ఎంత తోడ్పడ దిస్తుందని పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పొందచ్చు అన్నారు. కార్యక్రమంలో ఎంఈ ఓ-2 రమేష్, పాఠశాల గ్రంథాలయ అధికారి సుశీల పాల్గొన్నారు.

**సోమల:** 56వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మండల కేంద్రం లోని గ్రంథాలయం నుంచి పాఠశాల విద్యార్థు లు ర్యాలీ నిర్వహించారు. గ్రంథాలయం వద్ద జెండా ఆవిష్కరణ, బాలల దినోత్సవం నిర్వహి ంచారు. గ్రంథాలయాల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించడమే వారోత్సవాల ముఖ్య ఉద్ధేశమని అధికారి రామకృష్ణ తెలిపారు.

**గంగాధరనెల్లూరు:** పుస్తకాలు చదివితే విజ్ఞానం పెంపొందించుకోవచ్చని గంగాధర నెల్లూరు సర్పంచ్ సుబ్రమణ్యం అన్నారు. మంగళవారం గ్రంథాలయ వారోత్సవాల సందర్భ ంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమంలో అధికారి ఎం.గజేంద్ర బాబు, రిటైర్డ్ టీచర్ దామోదరరెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం




రామకుప్పంలో

**ప్రజాశక్తి-బంగారుపాళ్యం:** మండలంలోని టేకుమంద జెడ్పి ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం అబ్దుల్‌సుభాన్ జవహర్ లాల్ నెహ్రు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణురెడ్డి, షంషేర్ ఖా న్, వెంకటస్వామి, దేవకి, అన్నపూర్ణ, శిరీష, కేశవులు, జయప్రకాష్, వెంకటరమణ పాల్గొన్నారు.

**సోమల:** జాతీయ బాలల దినోత్సవం, భారత తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలను మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు. జవహర్లాల్ నెహ్రూ చిత్రపటాన్నికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేశారు. జవహర్లాల్ నెహ్రూకు బాలలంటే అమిత ప్రేమ అని అందుకే ఆయన జన్మదినం రోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు.

**నగరి:** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

**పెద్దపంజాణి:** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం ఘనంగా బాలల దినోత్సవం జరిగింది.

**రామకుప్పం:** మండల కేంద్రంలో ని జెడ్పి ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఈవో నారాయణ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.

**వికోట:** బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

**వెదురుకుప్పం:** జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ మంగళవారం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కందుకూరి హుమేష్, సర్పంచ్ లలితాభాస్కర్‌లు పాల్గొన్నారు.

**సదుం:** స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల, మహాత్మా జ్యోతి రావు పూలే బిసి బాలుర రెసిడెన్సియల్ పాఠశాలల్లో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు.

### విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్ వితరణ

**ప్రజాశక్తి-యాదమరి:** మండలంలోని డికె చెరువు జెడ్పి ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల ఇంచార్జ్ హెచ్‌ఎం రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో దాత మధుసూదన్ విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్ అందజేశారు. అదేవిధంగా యాదమరి జెడ్పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గిరిరాజా ఆధ్వర్యంలో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిత్రలేఖనం, క్రీడాపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

## రాష్ట్ర వాలీబాల్ పోటీల్లో విశ్వకు ద్వితీయ స్థానం

**పజాశక్తి - సత్యవేడు:** రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో తిరుపతి జిల్లా సత్యవేడు మండలం మదనంబేడు జడ్పీ హైస్కూల్ విద్యార్థి విశ్వ రెండవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. విశాఖ పట్నంలో నవంబరు 9,10,11 తేదీల లో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వ హిం చారు. ఈ నేపథ్యంలో మదనం బేడు జడ్పీ ఉన్నత పాఠ శాలలో చదువు కుంటున్న విశ్వ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొని ఉమ్మడి చిత్తూరు జిల్లా తరపున రెండవ స్థానంలో నిలి చారు. ఈ క్రమంలో విద్యార్థి విశ్వ రజిత పతకాన్ని సాధించడంతోపాటు ప్రశం సా పత్రం పత్రాన్ని అందుకున్నారు యోగ, కబడ్డీ, ఆథలేటిక్, వాలీబాల్ తదితర జిల్లాస్థాయి పోటీలకు పవన్ కుమార్, చరణ్, ప్రశాంత్, సూర్య, పవన్ కళ్యాణ్, ఓవియశ్రీ, అలకనంద, నిషా ఈశ్వరి తదితర విద్యార్థులు జిల్లా స్థాయి పోటీ లకు ఎంపికయ్యారు.



### ఆర్టీసీ డ్రైవర్ అనుమానాస్పద మృతి

**ప్రజాశక్తి-సదుం:** రైలు పట్టాలపై ఆర్టీసి డ్రైవర్ అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన మండలంలోని మర్రిమాకులపల్లి వద్ద చోటు చేసుకుంది. గ్రామస్తుల సమాచారం మేరకు.. మంగళవారం గుర్తు తెలియ ని మృతదేహం రైలు పట్టాలపై ఉండడాన్ని ఆ గ్రామ స్తులు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలను ఆరాదీశారు. అన్నమయ్య జిల్లా కలికిరి మండలం గుటపాళ్యం పంచాయతీ నల్లగుట్టపల్లెకు చెందిన ఆర్టీసి డ్రైవర్ రవిగా గుర్తించారు. ఈ నెల 11, 12వ తేదీల్లో విధులు నిర్వర్తించి 13న గైర్హాజరైనట్లు పోలీసులు గుర్తించారు. సోమవారం రాత్రి మర్రిమాకులపల్లి వద్ద పట్టాలపై నుజ్జునుజ్జు అయినట్లు గుర్తించారు. సంఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

**ప్రజాశక్తి-పెద్దపంజాణి:** ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాలు మేరకు.. పుంగనూరుకి చెందిన విశ్వనాద్ (35) ద్విచక్ర వాహనంపై పలమనేరు వైపు వెళుతుండగా తన ముందు వెల్లుతున్నా బొలెరో వాహనంను తప్పించి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్నాడు. దీంతో విశ్వనాథ్ తలకు, ముఖానికి తీవ్ర గాయాలైయ్యాయి. సమాచారం అందుకొని సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అతన్ని 108లో పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

### నాటు సారా స్వాధీనం

**ప్రజాశక్తి-సోమల:** నాటు సారా స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు ఎస్‌ఐ వెంకట నరసింహులు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పేటూరు పంచాయతీ ఇర్లపల్లి సమీపంలో నాటు విక్రయిస్తున్నట్లు అందిన సమాచారంతో దాడులు నిర్వహించామన్నారు. ఇర్లపల్లి గ్రామానికి చెందిన నారాయణ(32)ను అదుపులోకి తీసుకొని అతని వద్ద 5లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండుకు పంపినట్లు తెలిపారు.

### అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**ప్రజాశక్తి-బంగారుపాళ్యం:** అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు చిత్తూరు రూరల్ ఎస్‌ఈబి సిఐ చంద్రశేఖర్ తెలిపారు. ఆయన మాటాడుతూ మంగళవారం చిత్తూరు-పలమనేరు జాతీయ రహదారి మొగిలి గ్రామం వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించామన్నారు. పలమనేరు మండలం జర్రావారిపల్లెకు చెందిన చిన్‌రెడ్డి బైక్‌లో అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు గుర్తించి అరెస్ట్ చేశామన్నారు. ఈ దాడిలో 230 కర్నాటక మద్యం బాటిళ్ళు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ కృష్ణయ్య, సుబ్రహ్మణ్యంగౌడ్, కానిస్టేబుల్ కిరణ్‌కుమార్, వెంకటేష్, మమత, రేఖ పాల్గొన్నారు.

## టిడిపి ఇంటింట ప్రచారం



**ప్రజాశక్తి - గంగా ధరనెల్లూరు :** మండలంలోని నెల్లే పల్లి పంచా యతీలో టిడిపి నాయకులు మంగళవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. బాబు షూరిటీ భవిష్యత్‌కి గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నేతలు శ్రీధర్‌యాదవ్, వెంకటేష్‌యాదవ్, నిర్మల, జ్యోతి, అనిల్ యాదవ్, అఖిల్, బాలాజి, రామయ్య పాల్గొన్నారు.

**రామకుప్పం:** చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపి నేతలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాలు, సతీష్, మంజునాథ్, మురళి తదితరులు పాల్గొన్నారు.